JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి I మంగళవారం 07-04-2026
Medchal - Malkajgiri I Tuesday 07-04-2026
Follow: jayabherinews
సంపుటి : 02 I సంచిక : 310
పేజీలు : 8 I వెల : 5
Vol. 02 I Issue 310 I Pages : 8 I ₹: 5


6 లో

- తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాలో రూ. 225 కోట్లతో ప్రభుత్వం చేపబట్టబోతున్న బాసర జ్ఞాన సరస్వతి ఆలయ పునర్ నిర్మాణ పనులకు ఆయన భూమిపూజ చేశారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆయన తర్వాత జిల్లాలోని పిప్రిలో పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేశారు.



# ఆలయాభివృద్ధి పనులకు భూమిపూజ

ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్మల్ జిల్లాలోని బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ పునరుద్ధరణ పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. . ఈ సందర్భంగా రూ.225 కోట్లతో ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. అంతకుముందు అమ్మవారిని దర్శించుకున్నారు. మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. శృంగేరి పీఠాధిపతుల దివ్య మార్గదర్శకత్వంలో రూపొందించిన మాస్టర్ ప్లాన్ ప్రకారం, ఆలయ విస్తీర్ణాన్ని 20 వేల నుంచి 62 వేల చదరపు అడుగులకు పెంచుతూ, కృష్ణ శిలలతో 9 అంతస్తుల రాజగోపురం, మాడ వీధులు, కోనేరు, ధ్యాన మందిరాలను నిర్మించనున్నారు. భక్తుల సౌకర్యార్థం 6 వేల మంది సామర్థ్యంతో క్యూ కాంప్లెక్సు, అన్నదాన సత్రం, విశాలమైన పార్కింగ్తో పాటు అక్షరాభ్యాసానికి వచ్చే చిన్నారుల కుటుంబాలకు మెరుగైన వసతులు కల్పించనున్నారు. భూమిపూజ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ▪ పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ శంకుస్థాపన

జయభేరి, అదిలాబాద్ :

ఆదిలాబాద్ జిల్లా పిప్రి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం నాడు శంకుస్థాపనలు చేసారు. బోథ్ నియోజకవర్గం అడేగామా గ్రామంలో యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన (అంచనా వ్యయం : రూ. 200 కోట్లు), పొచ్చెర గ్రామంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన (అంచానా వ్యయం : రూ. 45.15 కోట్లు), శ్రీ నాగోబా దేవస్థానం అభివృద్ధి & సుందరీకరణ ప్రాజెక్టుకు శంకుస్థాపన (అంచనా వ్యయం: రూ. 20.10 కోట్లు), ఆదిలాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల & జూనియర్ కళాశాల (బాలికలు) భవనానికి ప్రారంభోత్సవం (అంచనా వ్యయం : రూ. 20 కోట్లు), సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన వంతెన ప్రారంభోత్సవం (అంచనా వ్యయం : రూ 13.46 కోట్లు), ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూర్ లో ఐటీడీఏ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన (రూ 15.00 కోట్లు), బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ రోడ్డు నుండి డెడ్రా గ్రామం రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన (అంచనా వ్యయం: రూ 30.00 కోట్లు), ఆదిలాబాద్ నియోజకవర్గం జైనథ్ లో మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల గురుకుల విద్యా పాఠశాల (బాలురు) భవనానికి ప్రారంభోత్సవం (అంచనా వ్యయం: రూ 20.00 కోట్లు) , ఆదిలాబాద్ మున్సిపాలిటీలో 38 వివిధ రకాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన (అంచనా వ్యయం: రూ 30 కోట్లు). బోథ్ నియోజకవర్గం ధన్నూర్, కుప్టి, కుచ్లాపూర్ లలో (3) 33/11KV విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన (అంచనా వ్యయం: రూ 8.99 కోట్లు), బోథ్ నియోజకవర్గంలో పిప్రి ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన (అంచనా వ్యయం: రూ 50.70 కోట్లు), బోథ్ నియోజకవర్గంలో తేజాపూర్ ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన (రూ 44.64 కోట్లు) ఖానాపూర్ నియోజకవర్గం ఇంద్రవెల్లి మండలంలో ముత్నూర్ చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ (త్రివేణి సంగం) పథకానికి శంకుస్థాపన (అంచనా వ్యయం: రూ 65.85 కోట్లు),

...మిగతాది 2 లో

# ఆ రెండు ఫ్రంట్ లను తరిమికొట్టండి



- ▪ ఇంటింటికీ వెళ్లి మోదీ ప్రభుత్వ విజయాలను వివరించాలని అమిత్ షా దిశానిర్దేశం
- ▪ యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తోందని అమిత్ షా చేసిన వ్యాఖ్యానాలు స్థానికంగా చర్చ

జయభేరి, తిరువనంతపురం :

కేరళ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం పతాక స్థాయికి చేరింది. బీజేపీ అగ్రనేతలు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. తాజాగా ఎర్నాకుళంలో జరిగిన భారీ బహిరంగ సభలో అమిత్ షా పాల్గొన్నారు. కేరళలో దశాబ్దాలుగా మారుతూ వస్తున్న ఎల్డీఎఫ్, యూడీఎఫ్ పాలనలకు చరమగీతం పాడే సమయం ఆసన్నమైందని అమిత్ షా పిలుపునిచ్చారు. కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీలు కేరళ వెలుపల దోస్తీ చేస్తూ, రాష్ట్రంలో మాత్రం ప్రజలను మభ్యపెట్టడానికి కుస్తీ పడుతున్నాయని ఆయన విమర్శించారు. ఈ రెండు కూటములు క్రమంగా

...మిగతాది 2 లో

# త్వరలో తులం బంగారం హామీ




- ▪ బీఆర్ఎస్ పార్టీ కావాలనే '420 హామీలు' అంటూ ప్రజలను పక్కదారి పట్టిస్తోంది
- ▪ కేబినెట్ అంతా ఐక్యంగా ఉందని క్లారిటీ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 6 :

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలుపై రాజకీయ దుమారం కొనసాగుతున్నవేళ... రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వానికి రెండున్నరేళ్లు పూర్తవుతున్న తరుణంలో, ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. ఒక యూట్యూబ్ ఛానెల్ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన, ఇప్పటికే మెజారిటీ హామీలను అమలు చేశామని, మిగిలినవన్నీ ఈ ఐదేళ్ల పదవీ కాలంలోనే నూటికి నూరు శాతం పూర్తి

...మిగతాది 2 లో

# ప్రజా సంతృప్తే లక్ష్యం

- ▪ భూవివాదాలనేవి లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారులకు స్పష్టం
- ▪ ట్రాక్టర్లల్లో ఇసుక తీసుకెళ్తున్నప్పుడు ఎవరైనా అడ్డుకుంటే కఠిన చర్యలు




జయభేరి, అనంతపురం, ఏప్రిల్ 6 :

అనంతపురం జిల్లా, తాడిపత్రి నియోజకవర్గ ప్రోగ్రెస్ రిపోర్ట్ను యాడికి జలధార సభలో చదివి వినిపించిచారు సీఎం చంద్రబాబు. వివిధ శాఖల పనితీరు నివేదికలను ప్రజల ముందు ప్రజెంట్ చేసిన ఆయన సరిగ్గా పనితీరు కనబరచని వివిధ శాఖలకు చెందిన అధికారులను వేదిక మీదకు పిలిపించి వివరణ అడిగారు. పనితీరును మెరుగు పర్చుకోవాలని సూచించారు. అధికారులకు తాము పూర్తిగా సహకరిస్తామని అధికారులు, ఉద్యోగులు కూడా రాష్ట్రాభివృద్ధికి సహకరించాలని కోరారు. భూవివాదాలనేవి లేకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారులకు స్పష్టం చేశారు. ప్రజా సంతృప్తే లక్ష్యంగా పని చేయాలని, ప్రజలకు సేవలందించాలని ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు. ట్రాక్టర్లల్లో ఇసుక తీసుకెళ్తున్నప్పుడు ఎవరైనా అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారా..? అని ప్రజలనే నేరుగా సభలో అడిగారు సీఎం చంద్రబాబు. ఎవ్వరూ అడ్డుకోవడం

...మిగతాది 2 లో




# సీఎం మనవడికి అక్షరాభ్యాసం

జయభేరి, అదిలాబాద్, ఏప్రిల్ 6 :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర సరస్వతి అమ్మవారి క్షేత్రంలో తన మనవడు రియాన్ష్ (రుద్రదేవ్)కు అక్షరాభ్యాసం చేయించారు. ముఖ్యమంత్రి బాసరలో పర్యటించి ఆలయ అభివృద్ధి పనులకోసం భూమిపూజ చేశారు. కుటుంబంతో సహా ముఖ్యమంత్రి అమ్మవారిని దర్శించుకున్నారు. వేదపండితులు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సీఎం తన మనవడికి అక్షరాభ్యాసం చేయించారు. బాసర ఆలయ ప్రధాన అర్చకుడు సంజీవ్ మహారాజ్... రియాన్ష్ కు పలక బలపంతో అక్షరాభ్యాసం చేయించారు. సీఎం రేవంత్ రెడ్డి దంపతులు, వారి కుమార్తె నైమిశా రెడ్డి దంపతులతో పాటు మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా, తన మనవడికి తల్లిదండ్రులు రియాన్ష్ అని పేరు పెట్టగా, తాను మాత్రం రుద్రదేవ్ అని పిలుచుకుంటానని ఒక సందర్భంలో ముఖ్యమంత్రి చెప్పారు.

# మార్కెట్ భూమిపై రేవంత్ కన్ను



- ▪ దళారుల దందా కోసం కోహెడ ఫ్రూట్ మార్కెట్ భూములను అమ్మేస్తారా?
- ▪ రైతులకు ఉపయోగపడే 200 ఎకరాల కోహెడ మార్కెట్ భూమి

జయభేరి, హైదరాబాద్ :

మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కోహెడ పండ్ల మార్కెట్ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో హరీష్ రావు తోపాటు పాటు మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, కాలేరు వెంకటేష్ తదితర నాయకులు పాల్గొనారు. మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ఈరోజు ఇక్కడికి రాజకీయాల కోసం రాలేదు రైతుల కోసం వచ్చాను. ఈ సమస్య బీఆర్ఎస్ పార్టీదో కాంగ్రెస్ పార్టీదో కాదు రైతుల సమస్య ఇది ఏ ప్రభుత్వమైనా రైతుల కోసం పనిచేయాలని దళారుల కోసం కాదని అన్నారు. నేను ఈ వేదిక నుండి సీఎం రేవంత్ రెడ్డిని, వ్యవసాయ శాఖ మంత్రికి కోరుతున్నా.. లక్షలాది మంది రైతుల కోసం ఆలోచించండి తప్ప నలుగురు ఐదుగురు దళారుల కోసం


...మిగతాది 2 లో

## పాత పేరు.. కొత్త అజెండా

2 లో

# యూపీఐ దూకుడు..

## 2025లో 33 శాతం పెరిగిన లావాదేవీలు




- ▪ భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ పరిణితిలో కొత్త దశ
- ▪ క్రెడిట్ కార్డు లావాదేవీలు 27 శాతం పెరగ్గా, చిన్న లావాదేవీలు యూపీఐకి మళ్లడంతో డెబిట్ కార్డుల వాడకం 23 శాతం తగ్గింది

జయభేరి, న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 :

భారత్లో డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ సరికొత్త శిఖరాలను అధిరోహిస్తోంది. 2025 సంవత్సరంలో యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్ఫేస్ (UPI) ద్వారా జరిగిన లావాదేవీలు 33 శాతం వృద్ధి చెంది 228.5 బిలియన్లకు చేరాయి. ఈ లావాదేవీల మొత్తం విలువ రూ.299.74 ట్రిలియన్లుగా నమోదైంది. ఈ వివరాలను 'వరల్డ్లైన్' సోమవారం విడుదల చేసిన తన నివేదికలో వెల్లడించింది.నివేదిక ప్రకారం, వ్యాపారులకు జరిపిన చెల్లింపులు (P2M) 34 శాతం పెరిగి

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఆలయాభివృద్ధి పనులకు..

ఆదిలాబాద్ నియోజకవర్గంలో లాండసాంగి పంప్ హౌస్ దగ్గర చెక్ డ్యాం నిర్మాణానికి శంకుస్థాపన (అంచనా వ్యయం: రూ 6.435 కోట్లు), ఖానాపూర్ నియోజకవర్గం సిరికొండ మండలంలో చిక్ మన్ వాగు ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకుస్థాపన (అంచనా వ్యయం: రూ 31.52 కోట్లు) , కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం అమ్మనమదుగు వాగు ప్రాజెక్ట్ రిపేర్ పనులకు శంకుస్థాపన (అంచనా వ్యయం: రూ 11.76 కోట్లు

## ఆ రెండు ఫ్రంట్ లను తరిమికొట్టండి

క్షీణిస్తున్నాయని, కేరళ అభివృద్ధి కేవలం ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ఎన్డీయేతోనే సాధ్యమని ఆయన స్పష్టం చేశారు. కేరళలోని సున్నితమైన అంశాలను ప్రస్తావిస్తూ, శబరిమల అయ్యప్ప దేవాలయం విషయంలో కమ్యూనిస్టు ప్రభుత్వం అనుసరించిన తీరును అమిత్ షా తీవ్రంగా తప్పుబట్టారు. దేవాలయంలో జరిగిన బంగారు ఆభరణాల చోరీ వ్యవహారంలో నిందితులను కాపాడే ప్రయత్నం జరుగుతోందని, భక్తుల మనోభావాలను ఎల్‌డీఎఫ్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని ఆయన ఆరోపించారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం భక్తుల పక్షాన ఉంటుందని, దోషులను విడిచిపెట్టే ప్రసక్తే లేదని హామీ ఇచ్చారు. అలాగే కేంద్ర పథకాలకు పేర్లు మార్చి తమవిగా ప్రచారం చేసుకుంటున్న ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీరును ఆయన ఎండగట్టారు. కేరళలోని స్థానిక రాజకీయ పరిస్థితులు, ఎన్నికల ప్రచార సరళిపై అమిత్ షా ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు. రాబోయే నాలుగు రోజులు ప్రచారాన్ని మరింత ఉధృతం చేయాలని, ఇంటింటికీ వెళ్లి మోదీ ప్రభుత్వ విజయాలను వివరించాలని అమిత్ షా దిశానిర్దేశం చేసినట్లు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ బహిరంగ సభ ఎర్నాకుళం, పరిసర నియోజకవర్గాల్లో బీజేపీ కేడర్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ముఖ్యంగా క్రైస్తవ, హిందూ ఓటర్లను ఆకట్టుకునేలా అమిత్ షా చేసిన ప్రసంగం వ్యూహాత్మకంగా ఉందని భావిస్తున్నారు. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ పాలనల వల్ల కేరళ అప్పుల ఊబిలో కూరుకుపోయిందని, యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సి వస్తోందని అమిత్ షా చేసిన వ్యాఖ్యానాలు స్థానికంగా చర్చనీయాంశమయ్యాయి. ఈ ఎన్నికల్లో బీజేపీ కింగ్ మేకర్ గా అవతరిస్తుందని ఆ పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

## త్వరలో తులం బంగారం హామీ

చేస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా తులం బంగారం హామీని కూడా త్వరలోనే నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీ కావాలనే '420 హామీలు' అంటూ ప్రజలను పక్కదారి పట్టిస్తోందని, వారి జిమ్మిక్కులను ప్రజలు నమ్మరని మంత్రి ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం ప్రాక్టికల్‌గా ఉంటూ ఆచరణాత్మక పథకాలను రూపొందిస్తోందని, కొద్దిగా ఆలస్యమైనా ప్రతి మాటనూ నిలబెట్టుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి, మంత్రుల మధ్య విభేదాలు ఉన్నాయనే ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. సీఎం ఒక కెప్టెన్‌లా అందరినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నారని, కేబినెట్ అంతా ఐక్యంగా ఉందని క్లారిటీ ఇచ్చారు. పీసీసీ అధ్యక్షుడిగా మహేశ్ కుమార్ గౌడ్ పార్టీని సమర్థవంతంగా నడిపిస్తున్నారని అన్నారు. అభివృద్ధిని అడ్డుకోవద్దని ప్రతిపక్షాలకు హితవు పలికారు.

## యూపీఐ దూకుడు..

143.82 బిలియన్లకు చేరాయి. మరోవైపు, యూపీఐ సగటు లావాదేవీ విలువ (యావరేజ్ టికెట్ సైజ్) 9 శాతం తగ్గి రూ.1,314కు చేరింది. ముఖ్యంగా వ్యాపారుల వద్ద జరిపే చెల్లింపుల సగటు విలువ రూ.592కు పడిపోవడం గమనార్హం. గతంలో నగదుతో జరిపిన వీధి వ్యాపారుల వద్ద కొనుగోళ్ల వంటి చిన్న చిన్న చెల్లింపులు కూడా డిజిటల్ పరిధిలోకి వస్తున్నాయని ఇది సూచిస్తోందని నివేదిక పేర్కొంది.డిజిటల్ చెల్లింపుల కోసం మౌలిక సదుపాయాలు కూడా భారీగా పెరిగాయి. 2025లో యూపీఐ క్యూఆర్ కోడ్‌ల సంఖ్య 15 శాతం పెరిగి 731.38 మిలియన్లకు చేరింది. "భారత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ పరిణితిలో కొత్త దశకు చేరుకుంటోంది," అని వరల్డ్‌లైన్ ఇండియా సీఈవో రమేష్‌నరసింహన్ తెలిపారు. మరోవైపు, భారత్ బిల్‌పే ద్వారా జరిగే రికరింగ్ చెల్లింపులు గణనీయంగా పెరిగాయి. దీని లావాదేవీల సంఖ్య 40 శాతం పెరిగి 3.05 బిలియన్లకు, వాటి విలువ 93 శాతం వృద్ధితో రూ.14.84 ట్రిలియన్లకు చేరింది. ఎడ్యుకేషన్ ఫీజులు, బీమా, ఈఎంఐల వంటివి దీని ద్వారా చెల్లించడం పెరుగుతోందని నివేదిక వివరించింది. ఇదే సమయంలో క్రెడిట్ కార్డు లావాదేవీలు 27 శాతం పెరగ్గా, చిన్న లావాదేవీలు యూపీఐకి మళ్లడంతో డెబిట్ కార్డుల వాడకం 23 శాతం తగ్గింది.


## ప్రజా సంతృప్తే లక్ష్యం

లేదని ప్రజలు సమాధానం ఇచ్చారు. ఆదాయం తగ్గినా పర్వాలేదనుకుని ఉచిత ఇసుక విధానం అమలు చేస్తున్నామన్నారు సీఎం. ట్రాక్టర్లల్లో ఇసుక తీసుకెళ్తున్నప్పుడు ఎవరైనా అడ్డుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాగా పని చేసిన అధికారును అభినందించాలంటూ ప్రజలతో చప్పట్లు కొట్టించారు. చక్కగా పని చేసిన వారిని ప్రోత్సహిస్తాం.. ఇంకా పని చేయని వారిని గాడిలో పెట్టేలా చేస్తామన్నారు. అధికారులపై కావాలని ఫిర్యాదులు చేయకుండా.. పనితీరు ఆధారంగా బేరీజు వేయాలని ప్రజలకు సీఎం సూచించారు. ఉద్యోగుల పనితీరు ఆధారంగా సూపర్ అచీవర్స్.. అచీవర్స్.. పెర్ఫార్మర్స్.. లెర్నర్స్ గా విభజిస్తున్నట్టు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇకపై తాను వచ్చే ప్రతీ సభకు జిల్లా అధికార యంత్రాంగం మొత్తం హాజరవ్వాలని సీఎం అన్నారు. పనితీరు ఆధారంగానే ప్రజా ప్రతినిధులను, రాజకీయ పార్టీలను విశ్లేషించేలా ఆలోచన చేయాలన్నారు సీఎం చంద్రబాబు. మరోవైపు గత ప్రభుత్వంలో వ్యవస్థలు ఏ విధంగా విధ్వంసం జరిగిందో వివరించారు సీఎం చంద్రబాబు. గత పాలకులు మనకు అడ్రస్ లేకుండా చేశారని.. ఇప్పుడు మీ రాజధాని ఏదంటే అమరావతి అని గర్వంగా చెప్పే రోజు వచ్చిందన్నారు. ఇక మనకు ఒక్కటే రాజధాని నగరం అన్నారు. పార్లమెంటులో 50 పార్టీలు ఉంటే అందులో వైసీపీ మినహా 49 పార్టీలు అమరావతికి మద్దతు పలికాయన్నారు. అమరావతి పనులు వేగంగా జరుగుతుంటే.. చూసి సహించలేక ఫ్రస్టేషన్ తో అవినీతి జరిగిందని అంటున్నారని మండిపడ్డారు. 2047 నాటికి ఏపీని అగ్రస్థానంలోకి తీసుకెళ్లే బాధ్యత తీసుకున్నామని.. దీనికి ప్రణాళికలు కూడా సిద్ధం చేశామన్నారు. ఉత్తరాంధ్ర నుంచి పశ్చిమ గోదావరి వరకూ విశాఖ, ప్రకాశం నెల్లూరు వరకూ అమరావతి, తిరుపతి కేంద్రంగా రాయలసీమ ప్రాంతాల్లో అభివృద్ధి రీజియన్లుగా తయారవుతాయన్నారు.

## మార్కెట్ భూమిపై రేవంత్ కన్ను

కాదని అన్నారు. గడ్డిఅన్నారం ఫ్రూట్ మార్కెట్లో ట్రాఫిక్ తగ్గించడానికి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇక్కడ 200 ఎకరాల్లో ఈ మార్కెట్ ను నిర్మించాలని ఆనాడు కెసిఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. నేను మార్కెటింగ్ శాఖ మంత్రిగా ఉన్నపుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి నాతో కొట్లాడి రూ.10 కోట్లను ఫ్రూట్ మార్కెట్ కోసం చేసిన భూసేకరణలో భాగంగా ఇక్కడ రైతులకి ఇప్పించారు. 2020 సంవత్సరంలో జీవో 11 ద్వారా ఈ మార్కెట్ ను నోటిపై చేశాం. జీవో 216 ప్రకారం రూ.350 కోట్ల డబ్బులను మార్కెట్ కోసం బ్యాంక్ అకౌంట్లో ఉంచాము.. ఎలా కట్టాలని ప్లాన్ కూడా చేసామన్నారు. రూ.1,000 కోట్లతో డీపీఆర్ తయారు చేసాం, ఫ్యూచర్ లో ఇక్కడే ఫ్లవర్ మార్కెట్ రావాలి, ఫిష్ మార్కెట్ రావాలని తీర్చిదిద్దాం. 100 ఏండ్లను దృష్టిలో పెట్టుకొని మార్కెట్ కు రూపకల్పన చేశాం. డబ్బులు రెడీ, భూమి రెడీ అంతా రెడీగా ఉంది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పని ముందుకు తీసుకపోగా ఈ భూమిని అమ్మాలని చూస్తున్నది. ఈ భూమి దాదాపు 3 వేల కోట్ల విలువ ఉంది. ఈ భూమిని TGIIC కి ఇచ్చి తమ వాళ్లకు కట్టబెట్టాలని చూస్తున్నది. రోజు 25, 30 వేల రైతులకు ఉపయోగపడే వారి భవిష్యత్తు ముఖ్యమా ? నలుగురు ఐదుగురు వ్యాపారులు, దళారులు ముఖ్యమా ? రైతులు ముఖ్యమా ? వ్యాపారులు ముఖ్యమా? ఇక్కడ భూములకు ప్రత్యామ్నాయంగా దిల్ భూముల్లో మార్కెట్ కట్టిస్తాం అంటున్నారు. ఆ దిల్ భూముల జోలికి వెళ్లొద్దని హైకోర్టు ఆదేశాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇన్వాల్వ్ ఉంది. ఎస్సీ రైతులు పంట పండిస్తున్నారు. అలాంటి భూమి ప్రత్యామ్నాయంగా ఇస్తామంటే ఎలా నమ్మాలి ? రేవంత్ రెడ్డికి భూముల మీద కన్ను పడిందని అన్నారు.

# యుద్ధం ఆగేదెలా..?



అటు ఇరాన్, ఇటు అమెరికా రెండు దేశాలు ఎక్కడ తగ్గడం లేదు... ఎవరికి వారు పై చేయి అని చూపించుకొనేందుకు కష్టపడుతున్నారు. ఈ పరిస్థితుల్లో యుద్ధం ఆగేదెలా అనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. మేం విధించిన డెడ్ లైన్ లోగా హోర్ముజ్ జలసంధిని తెరవకపోతే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇరాన్‌కు హెచ్చరికలు జారీ చేశారు. అయితే హోర్ముజ్‌ను తెరవడానికి.. దాని ద్వారా వచ్చే ఆదాయంలో కొంత వాటాను తమ దేశానికి ఇవ్వాలని ఇరాన్ కొత్త కండీషన్ పెట్టింది. తమను నాశనం చేయాలని చూస్తే తీవ్ర పరిణామాలు ఎదురవుతాయని.. ఎర్ర సముద్రంలోని మరో కీలక జలసంధిని కూడా టార్గెట్ చేస్తామని వార్నింగ్ ఇచ్చింది.ఇజ్రాయెల్అమెరికా, ఇరాన్ మధ్య జరుగుతోన్న యుద్ధం నెక్స్ట్ లెవల్‌కు వెళ్లే సూచనలు కనిపిస్తున్నాయి. హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరుదేశాలు పంతానికి పోతున్నాయి. ఈ జలసంధిని తెరవడానికి గడువు దగ్గరపడుతోందని.. ఆ టైంలోగా తెరవకపోతే మీ అంతు చూస్తామని ఓవైపు ట్రంప్ హెచ్చరిస్తున్నారు. మరోవైపు ఇరాన్ సైతం తగ్గేదేలే అన్నట్టుగా బదులిస్తుంది. అమెరికా బెదిరింపులను టెహ్రాన్ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. దీంతో గల్ఫ్ యుద్ధం తారాస్థాయికి చేరుకుంటుందనే ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.హోర్మ్యూజ్ జలసంధిని తెరవకపోతే మంగళవారం ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లు, వంతెనలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తామని ట్రంప్ హెచ్చరించారు. సోషల్ మీడియా పోస్టులో బూతులతో ఆయన రెచ్చిపోయారు. ట్రంప్ హెచ్చరికల పట్ల ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ ఎంబీ ఘలిబఫ్ తీవ్రంగా స్పందించారు. ఇరాన్‌కు వ్యతిరేకంగా అలాంటి చర్యలు తీసుకుంటే.. అమెరికాతోపాటు పశ్చిమాసియా దేశాలు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని ఘలిబఫ్ హెచ్చరించారు. ట్రంప్ ఉద్రిక్తతలు పెంచుతున్నారని.. అస్థిరతలోకి నెట్టేస్తున్నారని.. ఆయన నిర్లక్ష్యంగా అడుగులేస్తున్నారని.. ఇవన్నీ కలిసి అమెరికా పరిస్థితి నరకంలా మారుతోందని ఘలిబఫ్ ఎక్స్‌లో చేసిన పోస్టులో ఆరోపించారు.ఇజ్రాయెల్ ప్రయోజనాలకు అనుగుణంగానే పశ్చిమాసియాలో అమెరికా చర్యలు ఉటున్నాయని.. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు మాటలు విని గల్ఫ్ ప్రాంతాన్ని ట్రంప్ తగలబెడుతున్నారని ఘలిబఫ్ మండిపడ్డారు. యుద్ధ నేరాల ద్వారా ట్రంప్ సాధించేది ఏమీ లేదని.. ఇరాన్ ప్రజల హక్కులను గౌరవించి.. ప్రమాదకరమైన యుద్ధాన్ని ముగించడమే ఈ సమస్య ఏకైక పరిష్కారమని ఇరాన్ నేత తన పోస్టులో పేర్కొన్నారు.

హోర్ముజ్‌ను తిరిగి తెరవడానికి టెహ్రాన్ ఓ కొత్త షరతును విధించింది. యుద్ధం వల్ల జరిగిన నష్టానికి పరిహారంగా.. హోర్ముజ్ మార్గం ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని ఇరాన్‌కు కేటాయిస్తేనే.. ఈ జలసంధి గుండా రవాణాకు అనుమతి ఇస్తామని ఇరాన్ అధ్యక్షుడి అధికార ప్రతినిధి సయ్యద్ మహ్మద్ మెహదీ తబాతబెయ్ స్పష్టం చేశారు. అమెరికా మూర్ఖంగా మళ్లీ అవే తప్పులు చేసే ఆలోచనలో ఉన్నట్లయితే.. ప్రపంచదేశాలకు వెళ్లే చమురు, గ్యాస్ సరఫరాను.. వాణిజ్యాన్ని ఒకే ఒక సిగ్నల్‌తో స్తంభింపజేయవచ్చని వారు గ్రహిస్తారు అని ఇరాన్ సుప్రీం లీడర్ అలీ ఖమేనీకి విదేశాంగ సలహాదారుగా పని చేసిన అలీ అక్బర్ వెలాయటి హెచ్చరించారు. తమ రెసిస్టెంట్ ఫ్రంట్ ఎర్ర సముద్రంలోని బాబ్ ఎల్ మాండేబ్ జలసంధిని టార్గెట్ చేయొచ్చని ఆయన వార్నింగ్ ఇచ్చారు. ప్రపంచ వాణిజ్యంలో 12 శాతం బాబ్ ఎల్ మాండేబ్ జలసంధి ద్వారా జరుగుతోంది. గతంలో ఈ జలసంధిని యెమెన్‌లోని ఇరాన్ అనుకూల హౌతీ బలగాలు టార్గెట్ చేశాయి. ఇప్పటికే హోర్ముజ్ గుండా రవాణా దాదాపుగా నిలిచిపోవడంతో ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు, గ్యాస్ ధరలు పెరిగాయి. బాబ్ ఎల్ మాండేబ్ ద్వారా నౌకల రాకపోకలు కూడా నిలిచిపోతే దాని ప్రభావం ప్రపంచ దేశాలపై మరింత తీవ్రంగా ఉంటుంది. పశ్చిమాసియా యుద్ధంలో అమెరికాకు మరో ఎదురుదెబ్బ తగిలింది. అమెరికా వైమానిక దళానికి చెందిన రెండు సీ130 విమానాలను కూల్చేసినట్లు ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ ప్రకటించింది. ఇస్ఫహాన్ ప్రాంతంలో అమెరికాకు చెందిన రెండు సీ130 విమానాలు, రెండు బ్లాక్ హాక్ హెలికాప్టర్లను కూల్చేసినట్లు ఇరాన్ సైన్యం వెల్లడించింది. అమెరికాకు చెందిన F15E ఫైటర్ జెట్ కూలిపోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో అమెరికాకు చెందిన ఓ పైలెట్ గల్లంతు కాగా.. ఆ పైలట్ కోసం అమెరికా రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించింది. ఈ రెస్క్యూ ఆపరేషన్ కోసం దక్షిణ ఇస్ఫహాన్ ప్రావిన్స్‌లోని ఓ మూతపడిన విమానాశ్రయాన్ని అమెరికా ఉపయోగించుకుందని ఇరాన్ సైన్యం వెల్లడించింది. పైలట్‌ను రక్షించే నెపంతో, దక్షిణ ఇస్ఫహాన్‌లోని ఒక మూతపడిన విమానాశ్రయంలో మోసపూరితమైన మిషన్‌ను అమెరికా ప్లాన్ చేసిందన్న ఇరాన్ సైన్యం.. ఈ ఆపరేషన్‌ను పూర్తిగా భగ్నం చేసినట్లు తెలిపింది. ఈ మేరకు ఇరాన్ సైన్యం కేంద్ర కమాండ్ ప్రతినిధి ఖతమ్ అల్ అన్బియా ఇబ్రహీం జొల్ఫఘారి అన్నారు. ఈ ఆపరేషన్‌లో రెండు సీ130 సైనిక రవాణా విమానాలు, రెండు బ్లాక్ హాక్ హెలికాప్టర్లు ధ్వంసమైనట్లు తెలిపారు. మరోవైపు గల్లంతైన పైలెట్‌ను గుర్తించేందుకు అమెరికా చేపట్టిన రెస్క్యూ ఆపరేషన్‌లో భాగంగా అనేక ఎగిరే వస్తువులను.. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ ధ్వంసం చేసినట్లు ఆ దేశ మీడియా పేర్కొంది. మరోవైపు గల్లంతైన పైలెట్‌ను తమ దళాలు కాపాడినట్లు ట్రంప్ వెల్లడించారు.మరోవైపు.. దక్షిణ లెబనాన్‌లోని కఫర్ హట్టా ప్రాంతంపై ఆదివారం ఇజ్రాయెల్ జరిపిన దాడిలో ఏడుగురు చనిపోయారు. వీరిలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు ఉన్నట్లు లెబనాన్ సివిల్ డిఫెన్స్ విభాగం అధికారులు వెల్లడించారు. ఈ ప్రాంతం ఇజ్రాయెల్ సరిహద్దుకు చాలా దూరంలో ఉందని తెలిపారు.

# పాత పేరు – కొత్త అజెండా





- తెలంగాణ ప్రజల గుండెల్లో టీఆర్ఎస్ అనే పేరుకు ఉన్న క్రేజ్ కవితకు ప్లస్ అయ్యే అవకాశం
- బీఆర్ఎస్ ప్రస్తుతం నిద్రావస్థలో ఉందని, తెలంగాణ ప్రయోజనాల కోసం పోరాడే శక్తి దానికి లేదని కవిత చేసిన వ్యాఖ్యలు
- కవిత చేస్తున్న ఈ ప్రయోగం తెలంగాణ రాజకీయ చిత్రపటాన్ని ఏ విధంగా మారుస్తుందో చూడాలి

**జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 6 :**

తెలంగాణ రాజకీయ యవనికపై మరో కీలక మలుపునకు రంగం సిద్ధమవుతోంది. భారత రాష్ట్ర సమితి అగ్రనాయకత్వానికి ఊహించని షాక్ ఇస్తూ, కేసీఆర్ కుమార్తె కల్వకుంట్ల కవిత తన సొంత రాజకీయ అజెండాను సిద్ధం చేసుకుంటున్నారు. తాజాగా ఆమె మీడియా సమావేశంలో చేసిన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ముఖ్యంగా తెలంగాణ సెంటిమెంట్‌కు మారుపేరైన 'టీఆర్ఎస్' పేరును ఆమె ప్రస్తావించడం, బీఆర్ఎస్ ఉనికికే సవాలుగా మారేలా కనిపిస్తోంది. పరోక్షంగా తన భవిష్యత్తు రాజకీయ కార్యాచరణపై స్పష్టతనిచ్చారు. ప్రైవేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీపై చర్చించేందుకు పిలిచిన ఈ సమావేశంలో రాజకీయ ప్రశ్నలు ఎదురైనప్పుడు ఆమె ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "ప్రస్తుతం టీఆర్ఎస్ పేరు ఫ్రీగా ఉంది.. దాన్ని ఎవరైనా వాడుకోవచ్చు" అని ఆమె అనడం వెనుక లోతైన వ్యూహం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. తన పార్టీ ప్రొఫెసర్ జయశంకర్ సిద్ధాంతాల మేరకే నడుస్తుందని, తమకు ఇతర రాష్ట్రాల సిద్ధాంతకర్తలు అవసరం లేదని స్పష్టం చేయడం ద్వారా ఆమె నేరుగా బీఆర్ఎస్ ప్రస్తుత పోకడలపై విమర్శలు గుప్పించారు. 2001 ఏప్రిల్ 27న జలదృశ్యంలో కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్ర సమితి, రెండు దశాబ్దాల పోరాటం తర్వాత రాష్ట్రాన్ని సాధించి పెట్టింది. అయితే, 2022 అక్టోబర్ 5న జాతీయ రాజకీయాల కాంక్షతో కేసీఆర్ ఈ పేరును భారత రాష్ట్ర సమితి మార్చారు. ఈ నిర్ణయం చారిత్రక తప్పిదమని, దీనివల్ల తెలంగాణ అస్తిత్వంతో ఉన్న పేగుబంధం తెగిపోయిందని ఇప్పుడు పార్టీ శ్రేణులే భావిస్తున్నాయి. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 39 సీట్లకే పరిమితం కావడం, 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవకపోవడంతో బీఆర్ఎస్ తీవ్ర నైరాశ్యంలో ఉంది. సరిగ్గా ఈ సమయంలో కవిత మళ్లీ పాత పేరును తలకెత్తుకోవడం ద్వారా తెలంగాణ వాదులను, అసంతృప్త నేతలను తనవైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు.కవిత తన మాటల్లో మరో కీలక అంశాన్ని ప్రస్తావించారు. తమ పార్టీలో బిహార్ సిద్ధాంతకర్తలు ఉండరని చెప్పడం ద్వారా బీఆర్ఎస్ నియమించుకున్న పొలిటికల్ స్ట్రాటజిస్టుల పెత్తనాన్ని ఆమె ఎండగట్టారు. ఇది నేరుగా కేటీఆర్ అనుసరిస్తున్న కార్పొరేట్ తరహా రాజకీయాలపై ఆమె చేసిన దాడిగా కనిపిస్తోంది. బీఆర్ఎస్ ప్రస్తుతం నిద్రావస్థలో ఉందని, తెలంగాణ ప్రయోజనాల కోసం పోరాడే శక్తి దానికి లేదని ఆమె చేసిన వ్యాఖ్యలు పార్టీలో అంతర్గత పోరును బహిర్గతం చేస్తున్నాయి. కవిత తన కొత్త పార్టీ పేరును, అజెండాను ఈ నెలాఖరున ప్రకటించే అవకాశం ఉంది. ఒకవేళ ఆమె నిజంగానే టీఆర్ఎస్ పేరుతో ముందుకు వస్తే బీఆర్ఎస్ నాయకత్వం ఎలా స్పందిస్తుందనేది ఆసక్తికరం. తెలంగాణ ప్రజల గుండెల్లో టీఆర్ఎస్ అనే పేరుకు ఉన్న క్రేజ్ కవితకు ప్లస్ అయ్యే అవకాశం ఉంది. పాత ఉద్యమకారులు, క్షేత్రస్థాయి కార్యకర్తలు కవిత వైపు మొగ్గు చూపితే బీఆర్ఎస్ కు ఇబ్బందులు తలెత్తవచ్చు. కవితను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ చట్టపరమైన లేదా రాజకీయపరమైన ప్రయత్నాలు చేస్తే, అది ఆమెకు మరింత పబ్లిసిటీని తెచ్చిపెడుతుంది. తండ్రి వదులుకున్న అస్త్రమే ఇప్పుడు తనయకు ఆయుధంగా మారింది. పాత పేరు - కొత్త అజెండాతో కవిత చేస్తున్న ఈ ప్రయోగం తెలంగాణ రాజకీయ చిత్రపటాన్ని ఏ విధంగా మారుస్తుందో చూడాలి. ఒకవేళ కవిత టీఆర్ఎస్ ను మళ్లీ బతికించగలిగితే, కేసీఆర్ వారసత్వాన్ని తానే కొనసాగిస్తున్నానని ఆమె క్లెయిమ్ చేసుకునే అవకాశం కలుగుతుంది.

# మహిళలు ఆర్థికంగా ఎదగాలి.. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలి...

- ఇదే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రధాన లక్ష్యం..
- దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి
- లాల్ కోటలో మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో విజయ డైరీ తెలంగాణ పార్లర్ ప్రారంభం
- హాజరైన తెలంగాణ రాష్ట్ర డైరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి




జయభేరి, దేవరకద్ర :

ప్రతి మహిళా ఆర్థికంగా ఎదగాలని.. ప్రతి కుటుంబం అభివృద్ధి చెందాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ ప్రధాన ప్రధాన లక్ష్యమని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. ఆ దిశగానే ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని చిన్న చింతకుంట మండలం లాల్ కోటలో సోమవారం మహిళా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో చిలుకటి సునీత నర్సింలు ఏర్పాటు చేసిన విజయ డైరీ తెలంగాణ పార్లర్ ను తెలంగాణ రాష్ట్ర డైరీ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. మహిళలు ఆర్థికంగా ఎదిగే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టిందన్నారు. అందులో భాగంగానే మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలను అందజేస్తు న్నామన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన వెనువెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ఉచిత బస్ ప్రయాణమే కాకుండా, మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చి వారిని, ఆ బస్సులకు ఓనర్లుగా చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల కోసం తీసుకుంటున్న చర్యల వల్ల పది మందికి ఉపాధి కల్పించే విధంగా మహిళలు ఎదిగారన్నారు.

విద్యార్థులకు స్కూల్ యూనిఫాం లు కుట్టే కాంట్రాక్ట్, ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్, పెట్రోల్ బంకులు, గ్రామీణ ప్రాంతాల్లో పౌల్ట్రీ, పాడి పశువుల పెంపకం వంటి వినూత్న పథకాలు ప్రారంభించడం జరిగిందన్నారు. అంతేకాక విప్లవాత్మకమైన నిర్ణయం తీసుకుని...మహిళా సంఘం సభ్యురాలుగా ఉండి ఏదైనా ప్రమాదంలో మృతి చెందితే వారికి 10 లక్షల ఇన్సూరెన్స్ లోన్ బీమా అందిస్తున్నామన్నారు.

మహిళలు వంటగదికే పరిమితం కాకుండా రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములను చేయడంతో పాటు పెద్దపెద్ద కార్పొరేట్లకే పరిమితమైన అయిన సోలార్ విద్యుత్ ప్లాంట్లను మహిళా సంఘాలకు అప్పగించామని ఎమ్మెల్యే అన్నారు. మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం స్థల పరిశీలన పూర్తిచేశాం, త్వరలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామన్నారు. మహిళా సంఘాలకు లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ నిర్ణయం తీసుకుని, మొదటి ఏడాదిలోనే మహిళ సంఘాలకు 21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలను ఇచ్చామన్నారు.

అదేవిధంగా మూసాపేట్ మండల కేంద్రంలో పాల శీతలీకరణ కేంద్రాన్ని పునర్ ప్రారంభించాలని విజయ డెయిరీ ఛైర్మన్ ను ఎమ్మెల్యే కోరిన వెంటనే గుత్తా అమిత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. అనంతరం విజయ డైరీ ఛైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమపై దృష్టి పెడితే ప్రతి నెల స్థిరమైన ఆదాయం వస్తుందన్నారు. పాలమూరు జిల్లాలో విజయ డైరీ పాల సేకరణతో సమానంగా పాల అమ్మకాలను పెంచాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, గ్రామస్తులు, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.








## అభివృద్ధి దిశగా గ్రామసభలు

- దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి వెల్లడి

జయభేరి, దేవరకద్ర :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి దిశగా గ్రామసభలు నిర్వహిస్తుందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. ప్రతి గ్రామానికి అభివృద్ధి, ప్రతి ఇంటికి సంక్షేమం దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభలు నిర్వహించబోతున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశం వినిపించి గ్రామసభలు ప్రారంభించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వివరాలను ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు. లబ్ధిదారుల పేర్లను గ్రామసభలో చదివి అధికారులు వినిపించాలన్నారు. వచ్చే జూన్ 2 నుంచి ప్రభుత్వం చేపట్టబోయే కొత్త సంక్షేమ పథకాలను ప్రకటించిందన్నారు. ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల అందించే భీమా పథకానికి కూడా ప్రభుత్వం ప్రారంభిస్తుందన్నారు. బడిలో అల్పాహారం, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాలను కూడా ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

## మైనర్ బాలిక హత్య కేసు ఛేదన

- నిందితుడి అరెస్ట్.. జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

జయభేరి, నారాయణపేట :

నారాయణపేట మండల పరిధిలో మార్చి 31న జరిగిన ఐదేళ్ల బాలిక హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, ప్రత్యేక బృందాలతో సాంకేతిక ఆధారాలు, ఫీల్డ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా దర్యాప్తు చేపట్టగా, నారాయణపేట మండలానికి చెందిన బక్క చిన్న నరసింహులు (42)ను అరెస్ట్ చేశారు. కేసు విచారణలో నిందితుడు నేరాన్ని ఒప్పుకున్నాడు. నిందితుడిని న్యాయస్థానం ముందు హాజరుపరచి రిమాండ్కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ మహిళలు, బాలికలపై జరిగే నేరాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమానాస్పద వ్యక్తులు / సంఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

## అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపి

- బిజెపి దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి
- గోపన్ పల్లిలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవం
- పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ



జయభేరి, దేవరకద్ర :

ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ బిజెపి అని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి అన్నారు. దేవరకద్ర మండలం గోపన్ పల్లిలో సోమవారం బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొండ ప్రశాంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రశాంత్ రెడ్డి ప్రసంగించారు. దేశ సేవనే ధ్యేయంగా, భరత జాతి గౌరవాన్ని కాపాడే సంకల్పంతో, ఎందరో మహనీయులను దేశానికి అందించిన, ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ, భారతీయ జనతా పార్టీ అని ఆయన అన్నారు. బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, పార్టీ అభిమానులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామస్థుల నుండి మంచి స్పందన లభించింది. అనంతరం గ్రామంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ దేవరకద్ర మండల అధ్యక్షుడు కృష్ణంరాజు, ఓబీసీ కన్వీనర్ దేవన్న సాగర్, మాజీ జిల్లా కార్యదర్శి నారాయణరెడ్డి, సత్యనారాయణ, రాచాలరాజు, అరవింద్, విద్యాసాగర్ గోపన్ పల్లి గ్రామ అధ్యక్షుడు రమేష్, ఉప సర్పంచ్ కోట్ల జ్యోతి, సీనియర్ నాయకులు ఉప్పరి చిన్న వెంకటేష్, నందీశ్వర్ రెడ్డి, సీన్ రమేష్ ఉప్పరి రాములు సాగర్, బి పరమేష్, యు సత్తన్న, వనం సురేష్, రవి, కృష్ణమోహన్, శశికిరణ్, గొల్ల శివకుమార్, దేవి మదన్ రెడ్డి, రవి, శ్రీను, ఎస్ రంజిత్ కుమార్ రెడ్డి, యు కృష్ణ సాగర్, కే సురేందర్ రెడ్డి, బన్నీ, గొల్ల నాగరాజు, అభిలాష్ రెడ్డి, మరియు బిజెపి కార్యకర్తలు సత్యం సాగర్, శ్రీను, రవి, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

జయభేరి, దేవరకద్ర :



మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండల పరిధిలోని హజిలాపూర్ గ్రామంలో వ్యక్తి అనుమానాస్పద మృతి కలకలం రేపింది. గ్రామానికి చెందిన వాకిటి వెంకటేష్ (52) ఆదివారం ఎప్పటిలాగే వ్యవసాయ పనుల కోసం పొలానికి వెళ్లాడు. మధ్యాహ్నం సమయంలో పొలం దగ్గరకు వెళ్లిన భార్య నరసమ్మకు భర్త కనిపించకపోవడంతో ఆందోళనకు గురై, పరిసర ప్రాంతాల్లో వెతుకుతుండగా సమీప పొలంలో వెంకటేష్ అపస్మారక స్థితిలో పడిపోయి కనిపించాడు. దీంతో అమె వెంటనే బంధువులకు సమాచారం ఇచ్చి, చికిత్స నిమిత్తం ఆటోలో దేవరకద్ర లోని ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సోమవారం అంత్యక్రియల ఏర్పాట్లలో భాగంగా మృతదేహానికి స్నానం చేయిస్తుండగా గొంతు దగ్గర చిన్న గాయాలు కనిపించడంతో కుటుంబ సభ్యులకు అనుమానంతో వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మహబూబ్‌నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఎస్ ఐ నాగన్న తెలిపారు.



## శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు

- దేవుణ్ణి వేడుకున్న ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 06:

తెలంగాణ రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో ఉండాలని, సంక్షేమం,అభివృద్ధి కార్యక్రమాలు సజావుగా సాగాలని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వేడుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనం అందజేయగా, ఆలయ అధికారులు లడ్డు ప్రసాదం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో సుభిక్షంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలోని అభివృద్ధి మరింత వృద్ధి చెందాలని స్వామివారిని ప్రార్థించారు. ఆయన వెంట సంఘ సేవకులు భూపతి రెడ్డి,గున్న సంజీవరెడ్డి,యాదగిరిగుట్ట కొండపైన వర్తక సంఘం అధ్యక్షుడు గడ్డ మీది మాధవులు గౌడ్, యాదగిరిగుట్ట ప్రింట్ మీడియా అధ్యక్షుడు పేరబోయిన నరసింహ, యాదగిరిగుట్ట మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ బబ్బూరి శ్రీధర్ గౌడ్, ఆర్యవైశ్య సంఘం నాయకుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చందుపట్ల దేవాలయ అభివృద్ధికి విరాళం

- భక్తిని చాటుకున్న బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత



జయభేరి, యాదగిరిగుట్ట, ఏప్రిల్ 06:

యాదాద్రి భువనగిరి జిల్లా చందుపట్ల గ్రామంలో నిర్వహించిన శ్రీ శ్రీ కాటమహేశ్వర స్వామిసరంబ దేవి కళ్యాణ మహోత్సవం సందర్భంగా బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చందుపట్ల దేవాలయ అభివృద్ధి కోసం రూ. 25,000 రూపాయలు బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సహకారం అందించడం సమాజానికి మేలు చేస్తుందని తెలిపారు. చందుపట్ల దేవాలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఆలయాలు ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రాలుగా నిలుస్తాయని,ఇలాంటి కార్యక్రమాలు ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ కు మజీద్ కమిటీ సభ్యుల వినతి

- ఖబరస్తాన్ కాంపౌండ్ వాల్ కు రూ. 5 లక్షలు ఇస్తామని ఎమ్మెల్యే హామీ



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని లాల్ కోటలో సోమవారం వివిధ సమస్యలపై స్థానిక మజీద్ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ స్థానిక స్మశాన వాటిక అయినా ఖబరస్తాన్ కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసం రూ.5 లక్షలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి తో పాటు స్థానిక మైనార్టీ సోదరులు, గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు ల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుంది




జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 06 :

ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందని సర్పంచ్ బొత్త రాములు అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం ఇంద్రనగర్ గ్రామాల్లో ఎంపీపీ ఎస్ పాఠశాలను సందర్శించారు. ఈ ఇంద్రనగర్ సర్పంచ్ లక్ష్మి రామచంద్రం తో కలిసి బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐదవ తరగతి విద్యార్థులని గంధ మల్ల జడ్పీ హెచ్ఎస్ పాఠశాలకు పంపించాలని బడిబాట కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. పిల్లల కోసం కాలినడకన కాకుండా ఆటో సదుపాయాన్ని కల్పిస్తామని బొత్త రాములు హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు లక్కు సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా పుత్ర కామేష్టి యాగం

✍ జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 06 :

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం పుత్ర కామేష్టి యాగాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శ్రీ పాండురంగ ఆశ్రమం వేద బ్రాహ్మణులు అప్పల సత్య నారాయణ శర్మ, కూచి వంశీ కృష్ణ శర్మ వైదిక బృందం ఆధ్వర్యంలో పుత్ర కామేష్టి యాగాన్ని నిర్వహించారు. సంతానం లేని వారికి ఈ యాగం వలన ఫలితం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పల గోపాల శర్మ, సత్యం పంతులు, పలువురు దంపతులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బొత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం అందజేత



✍ జయభేరి, తుర్కపల్లి, ఏప్రిల్ 6 :

తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామానికి చెందిన బర్రె పోచమ్మ ఇటీవల మరణించడంతో ఆమె కుటుంబానికి బొత్త ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ బొత్త రాములు 50 కిలోల బియ్యాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుమ్మడి బాలరాజు, చాప కిష్టయ్య, ఆలేటి శ్రీశైలం, బర్లా అశోక్, కూతురు పోచయ్య, కూతురు కరుణాకర్ పాల్గొన్నారు.

## ఘనంగా సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు

- పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న నేతకు ఘన సన్మానం



✍ జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 6 :

కండ్లకోయలోని నిమ్మల కన్వెన్షన్ హాల్ లో టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అభిమానులు, కార్యకర్తల మధ్య నిర్వహించిన ఈ వేడుకలకు రాష్ట్ర వ్యవసాయ, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి , కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ కోలన్ హనుమంతు రెడ్డి, జిల్లా ఆర్టీఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు హాజరై సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిని శాలువాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కీలక సభ్యునిగా అంటూ పార్టీ పటిష్టతకు కృషి చేస్తున్న హరివర్ధన్ రెడ్డి ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకుని ఆయురారోగ్యాలతో ఉండాలని, వారు ఆకాంక్షించారు.

## విద్యార్థులకు ప్రాథమిక విద్యే బలమైన పునాది

- సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు
- విద్యార్థులకు ప్రాథమిక విద్య ఎంతో కీలకం - భీమిడి జైపాల్ రెడ్డి



✍ జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 6 :

విద్యార్థులకు ప్రాథమిక విద్య కీలకమని జిల్లా ఆర్టీఏ సభ్యులు భీమిడి జైపాల్ రెడ్డి అన్నారు. మేడ్చల్ జిల్లా శామీర్ పేట డివిజన్ పరిధిలోని దేవరాయాంజాల్ లోని ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జైపాల్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా వారికి ప్రాథమిక విద్యే కీలకమని అన్నారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు మొబైల్ ఫోన్లకు బానిస కాకుండా శ్రద్ధగా చదువుకుని అటు తల్లిదండ్రులకు ఇటు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకు రావాలని సూచించారు. ముఖంగా మనకు విద్య నేర్పిన గురువులను ఎన్నడూ మరువరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కళ్యాణి, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ కట్ట మీనాకుమారి, సీతారామ ఆలయ మాజీ చైర్మన్ పెండం లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు రవీంద్ర చారి, లలిత, శివలక్ష్మి, రాఖీ, మమత విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా బిజెపి 47వ ఆవిర్భావ దినోత్సవం

- పరకాల పట్టణ శాఖ ఆధ్వర్యంలో నిర్వాహన
- హాజరైన రాష్ట్ర నాయకులు డా. ఖాళీ ప్రసాద్, డా. సంతోష్



✍ జయభేరి, పరకాల ఏప్రిల్ 06:

బీజేపీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు బిజెపి పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో బిజెపి పరకాల పట్టణ కార్యాలయం వద్ద గాజులు నిరంజన్ బిజెపి జెండా ఆవిష్కరించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిదులుగా బిజెపి పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కాళీ ప్రసాద్ రావు, రాష్ట్ర నాయకులు సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా కాళీ ప్రసాద్ రావు శక్తి స్థల్ (మార్కెట్ రోడ్డు) వద్ద బిజెపి జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ.. బిజెపి పరకాల పట్టణంలోని ప్రతి బూత్ లో బూత్ అధ్యక్షులు భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరించిన సందర్భంగా వారందరికీ శుభాకాంక్షలు తెలియజేసి ఒకరికి ఒకరు స్వీట్లు తినిపించుకున్నారు. దేశం కోసం అంకితభావంతో పనిచేసే ప్రతి కార్యకర్తకు ఈ రోజు ఒక ప్రేరణ, బీజేపీ కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు — దేశభక్తి, సేవ, సుశాసనం కోసం నడిచే ఒక మహోన్నత ఉద్యమం. బీజేపీ జెండా ఎగురుతున్న ప్రతి క్షణం, “సబ్కా సాథ్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్” అనే మా సంకల్పాన్ని మరింత బలపరుస్తుంది. భారత దేశాన్ని ప్రపంచంలో అగ్రస్థానానికి తీసుకెళ్లే దిశగా, ప్రతి కార్యకర్తగా మన బాధ్యతను నెరవేర్చుదాం అన్నారు. రాష్ట్ర నాయకులు డా.సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. "దేశమే ప్రథమం" అనే నినాదంతో, అంత్యోదయ లక్ష్యంగా, కోట్ల మంది కార్యకర్తల కృషితో సామాన్య ప్రజల గొంతుకగా మారిన ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ 'భారతీయ జనతా పార్టీ' అన్నారు. 1980 ఏప్రిల్ 6న అటల్ బిహారీ వాజ్ పేయి, లాల్ కృష్ణ అద్వానీ వంటి మహనీయుల సారథ్యంలో ప్రారంభమైన ఈ ప్రస్థానం, నేడు గౌరవనీయులైన ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో 'నవ భారత్' నిర్మాణంలో దూసుకుపోతోంది. ఈ 47 ఏళ్ల ప్రయాణంలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకు మాపై నమ్మకం ఉంచిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్పి జయంత్ లాల్, దేవునూరి మేఘనాథ్, జిల్లా కోశాధికారి ఎర్ర రామన్న, పరకాల కౌన్సిలర్స్ బెజ్జంకి పూర్ణ చారి, కుక్కల విజయ్, ఆకుల లావణ్య శ్రీధర్, పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, రాష్ట్ర నాయకులు కాచం గురు ప్రసాద్, జిల్లా నాయకులు దగ్గు విజేందర్ రావు, చందుపట్ల రాజేందర్ రెడ్డి, గండ్ర నరేష్ రెడ్డి,మార్తా బిక్షపతి, దంచనాల సత్యనారాయణ, వేముల సదారాణి ఆంజనేయులు, బిజెపి నాయకులు పిట్ట కిషోర్ బీరం రాజిరెడ్డి, కానుగుల గోపీనాథ్, కాగితపు చంద్రమోహన్, సంగా నరేష్, దామ సతీష్, ముత్యాల దేవేందర్, దాసరి వెంకటేశ్వర్లు, చిద్రిక అశోక్, పల్లె బోయిన భద్రయ్య, వేముల అశోక్, సారంగ నరేష్, బాసాని సోమరాజు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లా.. ఆఫీసా..?

- కార్యాలయంలోనే ఎలక్ట్రిక్ స్కూటీకి చార్జింగ్
- యాదగిరిగుట్ట ఆలయ కల్యాణ కట్ట దగ్గర ఉద్యోగి నిర్వాకం
- భక్తులకేమో వసతుల్లేవు..
- ఉద్యోగులకు మాత్రం రాజభోగాలు
- విద్యుత్ చోరీ చేస్తున్నా పట్టించుకోని ఉన్నతాధికారులు



✍ జయభేరి, యాదగిరిగుట్ట :

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయంలో ఉద్యోగుల తీరు రోజురోజుకు వివాదాస్పదమవుతుంది. పనిచేసే చోటే ఇల్లులా భావిస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం కల్యాణ కట్టలో ఓ ఉద్యోగి చేసిన నిర్వాకం ఇప్పుడు మరో వివాదానికి దారి తీస్తుంది. తన ఎలక్ట్రిక్ స్కూటీని కల్యాణ కట్ట లోపలికి తీసుకొచ్చి మరీ చార్జింగ్ పెట్టుకోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

భక్తులకు కనీసం ఫ్యాన్లు, తాగు నీరు,ఇతర సౌకర్యాలు కల్పించడం మాత్రం తెలియదు కానీ తమ వ్యక్తిగత పనుల కోసం ఏదైనా చేస్తారని భక్తులు ఆరోపిస్తున్నారు.

స్కూటీకి ఇంట్లో పెట్టుకోవాల్సిన చార్జింగ్ కల్యాణ కట్టలో పెట్టుకొని ఏకంగా విద్యుత్ చోరీకి పాల్పడుతున్నాడని భక్తులు మండిపడుతున్నారు. అంతేకాదు కనీసం ఎలక్ట్రిక్ స్కూటీకి బండి నెంబర్ సరిగా కనిపించకుండా నెంబర్ ప్లేట్‌ను వంకరగా చేసి దర్జాగా చార్జింగ్ పెట్టుకున్నాడంటే దేవస్థాన పెద్దల మద్దతు ఆ ఉద్యోగికి ఎంత ఉందో స్పష్టమవుతుంది. ఇంత జరుగుతున్నా దీనిపై ఉన్నతాధికారులు స్పందించకపోవడంపై దేవస్థానం సిబ్బందిపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్ చోరీకి పాల్పడిన ఉద్యోగిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు మేల్కొని భక్తులకు వసతి సౌకర్యాలు కల్పించాలని కోరుతున్నారు.



## జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా ప్రేమ్ కుమార్ యాదవ్

✍ జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలం చిన్న రాజమూర్ గ్రామానికి చెందిన ప్రేమ్ కుమార్ యాదవ్ ను పార్టీ అధిష్టానం నియమించింది. దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆదేశానుసారం ప్రేమ్ కుమార్ ను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. దీంతో ప్రేమ్ కుమార్ యాదవ్ ను మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పలువురు అభినందించారు. ఈ సందర్భంగా ప్రేమ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై పెట్టిన నమ్మకాన్ని మమ్ము చేయకుండా పార్టీ పట్టిష్టతకు కృషి చేస్తానన్నారు. దీనికి గాను అందరూ తనకు సహకరించాలని ప్రేమ్ కుమార్ యాదవ్ కోరారు. ఈ సందర్భంగా తనకు జిల్లాస్థాయిలో పదవి ఇచ్చినందుకు ఎమ్మెల్యే జిఎంఆర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## భూపాలపల్లిలో దారుణం

- ప్రియురాలి ఇంట్లో ఉన్న తండ్రిని చూసి ఆగ్రహంతో విచక్షణారహితంగా దాడి

✍ జయభేరి, వరంగల్, ఏప్రిల్ 6 :

భూపాలపల్లి జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. తండ్రి వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడనే ఆగ్రహంతో కన్న కొడుకులే అతడిని హతమార్చారు. జిల్లాలోని రేపాక గ్రామానికి చెందిన కుర్రే చేరాలు (55) ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయాడు. ఆదివారం ఉదయం ఈ సంఘటన వెలుగులోకి వచ్చింది. చేరాలుకు భార్య, కవల కుమారులు రామ్, లక్ష్మణ్, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. సుమారు 25 ఏళ్ల క్రితం చేరాలు తన గ్రామానికే చెందిన ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. ఈ విషయంపై కుటుంబంలో గొడవలు జరగడంతో, పదేళ్ల క్రితం ఆయన తన కుటుంబంతో కలిసి హైదరాబాద్‌కు వలస వెళ్లాడు. ఇటీవల చేపల చెరువు లీజు వ్యవహారంపై పది రోజుల క్రితం తిరిగి గ్రామానికి వచ్చి మళ్లీ పాత ప్రియురాలి ఇంట్లోనే ఉండటం మొదలుపెట్టాడు. మూడు రోజులుగా తండ్రి ఫోన్లకు స్పందించకపోవడంతో అనుమానం వచ్చిన కుమారులు రామ్, లక్ష్మణ్ శనివారం రాత్రి హైదరాబాద్ నుంచి రేపాకకు చేరుకున్నారు. ప్రియురాలి ఇంట్లో ఉన్న తండ్రిని చూసి ఆగ్రహంతో విచక్షణారహితంగా దాడి చేశారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన చేరాలు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందాడు. శనివారం అర్ధరాత్రి కొడుకులు గొడ్డలితో దాడి చేశారని, అడ్డువచ్చిన మహిళ మెడలోని బంగారు గొలుసు లాక్కొని పారిపోయారని పోలీసులు పేర్కొన్నారు. అయితే, కొడుకులు కోపంతో తండ్రి తలపై బలంగా మోదడంతోపాటు కడుపులో పిడిగుద్దులు గుద్దడంతోనే తీవ్రంగా గాయపడ్డాడని, వారే ఆసుపత్రికి తరలించారని గ్రామస్థులు అంటున్నారు. ఈ ఘటనపై మృతుడి సోదరుడు కుర్రే కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మానవ హక్కులను కాపాడతాం

- జాతీయ మానవ హక్కుల బోర్డు డైరెక్టర్ గా వంగపల్లి అంజయ్య స్వామి నియామకం



✍ జయభేరి, యాదగిరిగుట్ట:

నేషనల్ హ్యూమన్ రైట్స్ యాంటీ క్రైమ్ కంట్రోల్ కమిషన్ ఆఫ్ ఇండియా జాతీయ కార్యవర్గ సభ్యుడిగా యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన వంగపల్లి అంజయ్య స్వామినియమితులయ్యారు. ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామి మాట్లాడుతూ తనను నేషనల్ బోర్డు డైరెక్టర్ గానియమించిన జాతీయ వ్యవస్థాపక చైర్మన్ దాస్ తో పాటు తన నియామకానికి సహకరించిన నేషనల్ బోర్డ్ డైరెక్టర్, తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ సామ శ్రీధర్ కు ధన్యవాదాలు తెలిపారు. సమాజంలో పలు రకాల సమస్యలతో పాటు వివిధ ప్రాంతాలలో మానవ హక్కులకు భంగం కలుగుతున్న సందర్భాలు అనేకం ఉన్నాయని అంతేగాక అవినీతి మితి మీరి పోయిందని,మానవ హక్కులకు భంగం కలగకుండా,అవినీతి నిర్మూలనే ప్రధాన ధ్యేయంగా స్థాపించబడిన సంస్థ కార్యవర్గ సభ్యుడిగా ఉండడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు. అతి త్వరలో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం హైదరాబాదులో పలువురి ప్రముఖుల సమక్షంలో అంగరంగ వైభవంగా జరగబోతుందని, ఆ సమావేశంలో తమ సంస్థ విధి విధానాలను జాతీయ ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో వెల్లడిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వంగపల్లి అంజయ్య స్వామిని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపిన వారిలో జాతీయ కార్యవర్గ సభ్యులు సామా శ్రీధర్,లెంకలపెల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్, గజవాడ సాయి తేజ,లతా చారి,మణిదీప్,చంద్రశేఖర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

## బండిసంజయ్ పై తీవ్ర విమర్శలు



✍ జయభేరి, హైదరాబాద్, ఏప్రిల్ 6 :

కేంద్ర మంత్రి బండి సంజయ్ పై తెలంగాణ ప్రభుత్వ విప్ వేముల వీరేశం తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. నియోజకవర్గాల పునర్విభజన, దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న పోరాటాన్ని సమర్థిస్తూ, బీజేపీ వైఖరిని ఆయన తప్పుబట్టారు.

నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని ప్రజల తరపున సీఎం మాట్లాడుతుంటే, కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ ఆ నష్టాన్ని అడ్డుకుంటామని చెప్పాల్సింది పోయి, సీఎంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. దేశభక్తి కేవలం తనకే ఉన్నట్లు బండి సంజయ్ మాట్లాడుతున్నారని...

కానీ, దేశం కోసం రక్తాన్ని ధారపోసిన చరిత్ర గాంధీ కుటుంబం, కాంగ్రెస్ పార్టీదని ఆయన గుర్తుచేశారు.

రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న వాస్తవాలకు బీజేపీ నాయకులు భయపడుతున్నారని, అందుకే అవాకులు చెవాకులు పేలుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ ప్రజల ఓట్లతో గెలిచి కేంద్ర మంత్రి అయిన బండి సంజయ్, ఈ ప్రాంత ప్రజలకు న్యాయం జరిగేలా పనిచేయాలని, పని చేయడం చేతకాకపోతే సీఎంతో కలిసి పనిచేయాలని సూచించారు. ముఖ్యమంత్రిపై అనవసర విమర్శలు మానుకోవాలని, వాస్తవాలను గ్రహించి రాష్ట్ర ప్రయోజనాల కోసం పాటు పడాలని హితవు పలికారు.

# ఏపీ ఈపీడీసీఎల్లో రెస్కో సిపిడబ్ల్యు ఉద్యోగుల ఆశ నిరాశేన

- విలీనం పేరిట రెస్కో ఉద్యోగులకు మొండిచేయి
- చీకట్లోనే సిపిడబ్ల్యు ఉద్యోగుల జీవితాలు

జయభేరి, పరవాడ:



ప్రభుత్వాలు మారుతున్నా అనకాపల్లి ఆర్ఇసిఎస్(రెస్కో) సిపిడబ్ల్యు ఉద్యోగుల తలరాతలు మాత్రం మారడం లేదు.ఏపీ ఈపీడీసీఎల్ లో విలీనమైతే తమ కష్టాలు తీరుతాయని ఆశించిన ఉద్యోగులకు నేటికీ నిరాశే ఎదురవుతోంది.విలీనం జరిగి సంవత్సరాలు గడుస్తున్నా, ప్రభుత్వ ఫలాలు అందక వందలాది మంది కార్మికులు దుర్భర స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. ఈపీడీసీఎల్‌లోని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు గత ఐదు నెలల నుంచి నెలకు రూ 10,000/ చొప్పున (ఏడాది కాలానికి)పీఆర్సీ ఏరియర్స్ అందిస్తుండగా,ఏపీ ఈపీడీసీఎల్ లో విలీనమైన రెస్కో సిపిడబ్ల్యు ఉద్యోగులను మాత్రం విస్మరించడం వారి పట్ల చూపుతున్న వివక్షకు నిదర్శనం.సమానమైన పని చేస్తున్నా వేతనాల్లో భారీ వ్యత్యాసాలు ఉండటం అన్యాయమని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్న ఈ తరుణంలో,చాలీచాలని వేతనాలతో కుటుంబాలను పోషించడం భారంగా మారిందని వారు వాపోతున్నారు.పీఆర్సీ ఏరియర్స్ చెల్లించాలని, వేతనాలు పెంచాలని,12% పీఎఫ్ అమలు చేయాలని మరియు సెలవుల సౌకర్యం కల్పించాలని ఎస్ ఈ కార్యాలయంలో వినతిపత్రాలు సమర్పించినా ఇప్పటివరకు ఎలాంటి చొరవ లేకపోవడం శోచనీయం. అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అసెంబ్లీలో ఈ సమస్యను గళమెత్తి చాటినా, యాజమాన్యం ప్రక్షాళన దిశగా అడుగులు వేయకపోవడం వారి నిర్లక్ష్యాన్ని చాటుతోంది.రెస్కో వ్యవస్థపై పూర్తి అవగాహన కలిగిన ఎమ్మెల్యే కొణతాల సారధ్యంలో, ప్రస్తుత కూటమి ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరిస్తుందని ఉద్యోగులు ఆశగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమాన పనికి సమాన వేతనం సూత్రాన్ని అమలు చేసి,తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని రెస్కో సిపిడబ్ల్యు ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి చేస్తోంది.



## నీటి సమస్య పరిష్కారానికి కృషి

- సర్పంచ్ యుగేందర్ రెడ్డి

జయభేరి, కొండమల్లేపల్లి :

మేజర్ గ్రామపంచాయతీ అయినా కొండమల్లేపల్లి పట్టణంలో వేసవిలా నీటి సమస్య తలెత్తకుండా చూస్తానని స్థానిక సర్పంచ్ యుగేందర్ రెడ్డి అన్నారు. 8.9.10. వార్డులలో నీటి సమస్య ఉందని వార్డు నెంబర్లు సర్పంచి దృష్టికి తీసుకెళ్లిన మరుక్షణమే తన సొంత నిధులతో వెంకటేశ్వర్ల కాలనీలో మూడు రోజుల క్రితం బోర్ వేయించి ఈరోజు నూతనంగా బోరుని ప్రారంభించారు సర్పంచ్ మాట్లాడుతూ కొండ మల్లేపల్లి లో ప్రజలు తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు ఎక్కడ ఏ సమస్య ఉన్న గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి వెంటనే పరిష్కరిస్తానని అన్నారు ఇప్పటికి గ్రామపంచాయతీలో సుమారు 20 బోర్లు వరకు మరమ్మతులు చేశానని, మూడు కొత్త బోర్లు ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ వేసవికాలంలో ముఖ్యంగా వాటర్ వీధి దీపాలు డ్రైనేజీ సమస్య లేకుండా చేస్తాము అని అన్నారు సర్పంచి యుగంధర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పద్మ వెంకటయ్య వార్డు నెంబర్స్ బిజిలి లింగం గంట మల్లేష్ వస్కుల శ్రీను కాలిని వాసులు కొండ్రెడ్డి రమేష్ రాజు మహిళలు సర్పంచి యుగేందర్ రెడ్డి కి వార్డు నెంబర్స్ కి కృతజ్ఞతలు తెలియజేసినారు.

## బోడుప్పల్ నగర మాజీ మేయర్ కృషి ఫలితం

- త్వరలో అందుబాటులోకి చిలుకా నగర్-చెంగిచెర్ల రోడ్డు
- విద్యుత్ స్థంభాల క్లియరెన్స్ పూర్తి - సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ కి కృతజ్ఞతలు
- మాజీ కార్పోరేటర్లు, స్థానిక నాయకులతో కలిసి రోడ్లను పరిశీలించిన మాజీ మేయర్



జయభేరి, మేడిపల్లి :

బోడుప్పల్ పరిధిలోని చిలుకా నగర్-చెంగిచెర్ల రహదారి పనులు బోడుప్పల్ మాజీ మేయర్ అజయ్ యాదవ్ కృషితో వేగవంతమయ్యాయి. సోమవారం ఆయన మేడ్చల్ జిల్లా బిబ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాజీ కార్పోరేటర్ భూక్య సుమన్ నాయక్, నాయకులు గుర్రాల రమా వెంకటేష్, శ్రీ సాయి నగర్ కాలనీ వాసులు, స్థానిక నాయకులతో కలిసి రోడ్లను పరిశీలించారు. ఈ సంధర్భంగా విద్యుత్ స్థంభాల తొలగింపు, మార్పిడి ప్రక్రియకు సంబంధించి అధికారులు క్లియరెన్స్ ఇవ్వడంతో త్వరలోనే రోడ్డు ప్రజలకు అందుబాటులోకి రానుంది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న చిలుకా నగర్ నుంచి చెంగిచెర్ల వరకు రహదారి సమస్యకు పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. రోడ్డు విస్తరణ పనులకు అడ్డంకిగా ఉన్న విద్యుత్ స్థంభాల విషయంలో మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ సంబంధిత అధికారులు క్లియరెన్స్ ఇవ్వడంతో పనులు మరింత వేగంగా కొనసాగుతున్నాయి. దీంతో ఈ మార్గంలో ప్రయాణించే ప్రజలకు త్వరలోనే సౌకర్యవంతమైన రవాణా అందుబాటులోకి రానుంది. ఈ సందర్భంగా బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రాంత ప్రజల దీర్ఘకాల సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని తెలిపారు. ఈ పనులు వేగవంతం కావడంలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ కి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే చిలుకా నగర్, చెంగిచెర్ల ప్రాంతాల మధ్య రాకపోకలు సులభమవుతాయని, ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని, స్థానిక ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడుతుందని ఆయన పేర్కొన్నారు.

## దుర్గమ్మకు అమరావతి రైతుల మొక్కులు



జయభేరి, విజయవాడ, ఏప్రిల్ 6 :

మరావతి రాజధానికి చట్టబద్ధత లభించిన నేపథ్యంలో, ఆ ప్రాంత రైతులు, మహిళలు విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ కాలినడకన భారీ యాత్ర చేపట్టారు. రాజధానిగా అమరావతికి చట్టపరమైన గుర్తింపు లభించడం, అభివృద్ధి పనులు వేగవంతం కావడంతో తమ ఇష్టదైవానికి మొక్కులు చెల్లించుకున్నారు. అమరావతి పరిరక్షణ సమితి నాయకులు, స్థానిక నేతలు, పెద్ద సంఖ్యలో మహిళలు, రైతులు ఈ కాలినడక యాత్రలో పాల్గొన్నారు. కనకదుర్గమ్మ వారధి నుంచి ఇంద్రకీలాద్రి వరకు సాగిన ఈ యాత్ర 'జై అమరావతి' నినాదాలతో మార్మోగింది. మహిళలు సాంప్రదాయబద్ధంగా పసుపు, కుంకుమ, గాజులు, పువ్వులు, చీర సారెను అమ్మవారికి భక్తిశ్రద్ధలతో సమర్పించారు.అమరావతిని ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అభివృద్ధి చేసే దిశగా అడుగులు పడుతుండటంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లుగా తాము పడ్డ కష్టానికి ఫలితం దక్కిందని, రాజధాని ప్రాంతం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. రాజధాని నిర్మాణం నిర్విఘ్నంగా పూర్తి కావాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## మర్రు వారి వివాహ రిసెప్షన్ కార్యక్రమం

- బిఆర్ఎస్ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి

జయభేరి, చింతపల్లి :

చింతపల్లి మండలం తీదేడు గ్రామానికి చెందిన మర్రు చంద్రశేఖర్ రావు సంజనల వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉలుపాల శేఖర్ రెడ్డి,తీదేడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోనగంటి గొవర్ధనాచారి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మర్రు రామారావు, ఉలుపాల పురుషోత్తం రెడ్డి, సిమర్ల శ్రీను యాదవ్,కాయితి బచ్చి రెడ్డి,తిరుమణి పాపయ్య,దాసరి తిరుపతయ్య,శివర్ల పర్వతాలు యాదవ్,మాదగోని కృష్ణ గౌడ్,బొడ్డు యాదగిరి,దాసరి ముత్తయ్య,వీరమల్ల జగదీష్,జెల్లా వెంకటేశ్వర్లు, కాయితి భగవాన్ రెడ్డి, రాశిక పాండయ్య,మెరిక శంకరయ్య, ఉడుత శంకరయ్య, మెరిక శంకర్,మెండె రాములు ,టిడిపి నాయకులు జూలురి శ్రీధర్, బిజెపి నాయకులు మోర కిరణ్ బాబు,తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఆర్టీసి డ్రైవర్ యాదయ్య



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ ఆర్టీసీ డిపో ఉద్యోగులు తమ విధుల పట్ల నిజాయితీ చాటుకున్నారు. దేవరకొండ నుంచి బయలుదేరిన నడిగడ్డ మ్యారేజ్ స్పెషల్ బస్సులో ఓ ప్రయాణికుడు రూ.50,000 విలువైన లాప్ టాప్ తో కూడిన బ్యాగును బస్సులో మర్చిపోయి నడిగడ్డ లో దిగిపోయినాడు .డ్రైవర్ B. YADAIAH.E.176102 గమనించి భద్రపరిచి డిపో అధికారులకు తెలియజేశారు. విచారణ జరిపి దేవరకొండ డిపో లో బాధిత ప్రయాణికునికి లాప్ టాప్ తో కూడిన బ్యాగును అందజేశారు. డిపో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు విధుల పట్ల నిజాయితీ చాటినందుకు అభినందనలు తెలియజేసినారు.

## విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు పంపిణీ చేసిన హెడ్ మాస్టర్

జయభేరి, పటాన్ చెరు :

తన కూతురు పుట్టినరోజు సందర్భంగా తమ స్కూల్లో చదువుతున్న విద్యార్థుల కు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు ఉచితంగా పంపిణీ చేసిన ఘటన మండల పరిధిలోని చిట్కుల్ వర్కర్స్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో చోటు చేసుకుంది. పాఠశాల హెడ్ మాస్టర్ సంధ్య కూతురు కావ్య శ్రీ పుట్టిన రోజు సోమవారం కావడం తో ఆమె ఈ రోజు తన పాఠశాల లో చదువుతున్న 311 మంది విద్యార్థుల కు పరీక్ష కు సంబంధించిన ప్యాడ్ లు, పెన్నులు ఉచితంగా పంపిణీ చేశారు. నిరుపేద విద్యార్థుల కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని పలువురు ఉపాధ్యాయులు తమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరూ నడుచుకోవాలి

- కౌన్సిలర్ గాదె వెంకటేశ్
- లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో నూతన అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు ఆర్థిక సాయం

జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 6 :



సమాజ అభివృద్ధికి అంబేద్కర్ చేసినకృషి ఎనలేనిదని కౌన్సిలర్ గాదె వెంకటేశ్ అన్నారు. అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని లాల్ గడి మలక్ పేట్ గ్రామంలో నూతనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయుటకు స్థానిక 7వ వార్డు కౌన్సిలర్ గాదె వెంకటేష్ తన వంతు సాయంగా 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ గాదె వెంకటేష్ మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివి అని, ఆయన చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం, విద్య మరియు స్వాభిమానానికి అంబేద్కర్ ప్రతీకగా నిలిచారని తెలిపారు. సమాజంలోని అణగారిన వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన పోరాటం ఎన్నటికీ మరువలేనిదని పేర్కొన్నారు.
అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాకుండా, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణలో పెట్టే దిశగా ఒక గొప్ప ప్రారంభమని ఆయన అన్నారు. యువత అంబేద్కర్ బాటలో నడుస్తూ విద్యను ఆయుధంగా చేసుకుని సమాజ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ప్రజల సహకారంతో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం చేస్తామని, ప్రతి వర్గానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని కౌన్సిలర్ హామీ ఇచ్చారు. అదేవిధంగా అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు నిరంతరం కొనసాగుతున్నాయని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కైరా గణేష్, దాసరి వెంకటేష్, కుకునూర్ రాజు, కైరా నరేష్, బాలరాజ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ ఈటల రాజేందర్ ను కలిసిన మున్సిపల్ కౌన్సిలర్లు

- మూడుచింతలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి

జయభేరి, శామీర్ పేట్, ఏప్రిల్ 6 :



మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను ముడుచింతలపల్లి మున్సిపాలిటీకి చెందిన 9 మంది కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు మర్యాద పూర్వకంగా కలిశారు. మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేశం ఆధ్వర్యంలో ఎంపీని కలిసిన కౌన్సిలర్లు మున్సిపాలిటీ అభివృద్ధికి నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. నూతనంగా ఏర్పాటు అయిన ముడుచింతలపల్లి మున్సిపాలిటీలో అరకొర మౌలిక సదుపాయాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అభివృద్ధి పరంగా చూసుకుంటే కొద్దిగా వెనుకంజ లో ఉందన్నారు. అభివృద్ధి పనులకు గాను నిధులు వెచ్చించి ప్రజా అవసరాలను తీర్చాలని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దోసకాయల వెంకటేశ్ మరియు కౌన్సిలర్లు విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎంపీ ఈటెల రాజేందర్ నిధుల మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముధం పాపిరెడ్డి, కటికాల శ్రీవాణి వైద్యనాథ్, దోసకాయల లత వెంకటేశం, పెద్ది రెడ్డి శ్రీలత వెంకట్ రెడ్డి, మేరిపాటి గోవర్ధన్ రెడ్డి, ఇర్రి స్వప్న రవీందర్ రెడ్డి, బొమ్మలపల్లి మల్లేష్ యాదవ్, రాజిగల్ల లత భూపాల్, పులి ప్రభాకర్, ప్రియాంక శ్రీకాంత్ రెడ్డి, , బిజెపి జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి నెమూరి విష్ణుగౌడ్ , మమిల అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మోడి పాలనతోనే అభివృద్ధి సంక్షేమం

- సతీష్ రెడ్డి

జయభేరి, ధర్మారం:

అభివృద్ధి సంక్షేమం మోడీ పాలన తోనే సాధ్యం అవుతుందని భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు తీగుళ్ల సతీష్ రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం ధర్మారం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ 46 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల బిజెపి నాయకులతో కలిసి జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజకీయ పార్టీ భారతీయ జనతాపార్టీ అని ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. మళ్లీ దేశంలో మరియు తెలంగాణలో మోడీ ప్రభుత్వం రావడం ఖాయమని అన్నారు. ఇటీవల జరిగిన మున్సిపాల్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ మేయర్ పీఠం కైవాసం చేసుకోవడం శుభశూచకమని తెలంగాణ లో రాబోయేది బిజెపి ప్రభుత్వమని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి దేవి రాజలింగు, మండల ఉపాధ్యక్షులు, కర్రె లక్ష్మణ్, దేవి కొమరేష్, సామంతర కిరణ్, బిజెపి యువ మోర్చా అధ్యక్షులు మామిడి చందు, సీనియర్ నాయకులు సురకంటి తిరుపతిరెడ్డి, గుండా సత్యనారాయణ రెడ్డి,సందనేని లక్ష్మణ్ ,కొలిపాక మణికంఠ, దేవసాని రాజన్న, నాడే మల్లేశం, మల్యాల వెంకటేష్, బాల్ రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, వేల్పుల తిరుపతి, చెనెల్లి సతీష్, నేరెళ్ల రమేష్, దూడ రాజు తదితరులు పాల్గొన్నారు



## శ్రీలీల ఆన్సర్ ఏంటో చూశారా?

“నేను ఇప్పటివరకు చాలా పాటలకు డ్యాన్స్ చేశాను. అయితే అందులో హిట్ సాంగ్స్ అన్నీ దాదాపు పీరియడ్స్ సమయంలోనే చేసినవే. ఆ పాటలకు సంబంధించి నాకు చాలా ప్రశంసలు లభించాయి. పీరియడ్స్ అనేవి ఒక మహిళకు సాకుగా ఉండకూడదనేది నా అభిప్రాయం. మనం మన శారీరక, మానసిక సమస్యలన్నింటినీ అధిగమించి ముందుకు సాగాలి. పురుషులతో సమానంగా మనం మహిళలుగా సమాన అవకాశాలు, సమాన అధికారం, సమాన హక్కులు కోరుతున్నప్పుడు, మన నెలసరిని ఒక సాకుగా చూపి ఎలా వెనక్కుపోగలం? మహిళలుగా, మనం మన శారీరక, మానసిక పరిమితులను అధిగమించి ముందుకు సాగాలి. మనల్ని మనం ముందుకు నెట్టుకోవాలి. నెలసరి మనకు ఒక సాకుగా ఉండకూడదు’ అని శ్రీలీల సమాధానమిచ్చింది. కాగానటి శ్రీలీల స్వయంగా వైద్యురాలు కూడా. అందుకే ఆమెకు ఈ విషయాలపై స్పష్టమైన అవగాహన ఉంది. ఆమెకున్న పరిజ్ఞానం, ఇలాంటి అంశాలపై మాట్లాడే ధైర్యాన్ని ఇచ్చింది. శ్రీలీల మాటలకు సోషల్ మీడియాలో ప్రశంసలు లభిస్తున్నాయి.



## కమల్‌హాసన్ కూడా చేయని పాత్ర


‘నటులందరికీ కొలమానం కమల్‌హాసన్. ప్రపంచ సినీచరిత్రలో ఆయన చేసినన్ని వైవిధ్యమైన పాత్రలు ఎవరూ చేయలేదు.. చేయబోరు. అయితే.. ‘గాయపడ్డ సింహం’లో నేను పోషించిన ‘ధర్మ’ తరహా పాత్ర ఆయనక్కూడా రాలేదు. ఆయన కూడా చేయలేదు. ఇది నాకు మాత్రమే దక్కిన అదృష్టం. ఈ పాత్రలో చాలా వేరియేషన్స్ ఉంటాయి. ఇది నా కెరీర్‌లోనే గుర్తుండిపోయే పాత్ర. కశ్యప్ తప్పకుండా ఇన్నోవేటివ్ డైరెక్టర్ అవుతాడు. పవన్ సాధినేని భుజాలపై ఈ సినిమాను మోశాడు. ఇది డైరెక్టర్స్ సినిమా. తప్పకుండా అందరికీ నచ్చుతుంది’ అని జేడీ చక్రవర్తి అన్నారు. తరుణ్‌భాస్కర్ హీరోగా రూపొందుతున్న యాక్షన్ కామెడీ ఎంటర్‌టైనర్ ‘గాయపడ్డ సింహం’. జేడీ చక్రవర్తి కీలక పాత్ర పోషిస్తున్నారు. కశ్యప్ శ్రీనివాస్ దర్శకుడు. చక్రవర్తి మంతిన, భానుకిరణ్ ప్రతాప, విజయ్‌కృష్ణ లింగమనేని, ఉమేష్ బన్సాల్ నిర్మాతలు. పవన్ సాధినేని సమర్పకుడు. మే 1న సినిమా రిలీజ్ కానుంది. జేడీ చక్రవర్తి పోషిస్తున్న ధర్మ పాత్రను పరిచయం చేస్తూ రూపొందించిన గ్లింప్స్‌ని సోమవారం హైదరాబాద్‌లో రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈవెంట్‌లో జేడీ చక్రవర్తి మాట్లాడారు. ఇందులో జేడీ చక్రవర్తి మాఫియా డాన్‌గా నటిస్తున్నట్టు గ్లింప్స్ చెబుతున్నది. మాఫియా డాన్ ధర్మ చేసే ఆయుధాల అక్రమ రవాణా, డ్రగ్స్ తదితర యాక్టివిటీస్‌ని ఈ గ్లింప్స్‌లో చూడొచ్చు. జేడీ చక్రవర్తి స్క్రీన్‌ప్రెజెన్స్, ‘బ్రూటల్ ధర్మ’గా ఆయన మేకోవర్ ఆకర్షణీయంగా ఉంది. ఇంకా ఈ కార్యక్రమంలో పవన్ సాదినేని, డైరెక్టర్ కశ్యప్, నిర్మాత భాను కిరణ్ ప్రతాప కూడా మాట్లాడారు.

## ‘పెద్ది’కి భారీ ఓటీటీ డీల్..



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, దర్శకుడు బుచ్చిబాబు సన కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న ‘పెద్ది’ చిత్రం రిలీజ్‌కు ముందే టాలీవుడ్‌లో సంచలనాలు సృష్టిస్తుంది. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. తాజాగా ఈ అంచనాలను మరింత పెంచేలా ఓటీటీ హక్కుల విషయంలో భారీ డీల్ కుదిరినట్లు సమాచారం. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ‘పెద్ది’ డిజిటల్ స్ట్రీమింగ్ హక్కుల కోసం ఏకంగా రూ.130 కోట్ల ఆఫర్ ఇచ్చినట్లు టాలీవుడ్ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. తెలుగుతో పాటు ఇతర భాషల హక్కులు కలిపి ఈ డీల్ కుదిరిందని చెబుతున్నారు. ఒక తెలుగు సినిమా కేవలం ఓటీటీ రైట్స్ ద్వారానే ఇంత భారీ మొత్తాన్ని రాబట్టడం ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. ఇంకా ఆసక్తికర విషయం ఏమిటంటే, సినిమా థియేటర్లలో సాధించే విజయాన్ని బట్టి అదనంగా రూ.20 కోట్ల బోనస్ ఇవ్వాలని కూడా నెట్‌ఫ్లిక్స్ ప్రతిపాదించిందట. అంటే ‘పెద్ది’ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలిస్తే, మొత్తం డిజిటల్ డీల్ విలువ రూ.150 కోట్లకు చేరుకునే అవకాశం ఉంది. ఇది రామ్ చరణ్‌కు ఉన్న గ్లోబల్ మార్కెట్ క్రేజ్‌ను మరోసారి నిరూపిస్తోందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సంగీతాన్ని ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ అందిస్తున్నారు. ఈ కాంబినేషన్ సినిమాపై అంచనాలను మరింతగా పెంచింది. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ప్రేక్షకులను ఆకట్టుకుని, సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ పీరియడ్ స్పోర్ట్స్ డ్రామాలో రామ్ చరణ్ ‘పెద్ది పహిల్వాన్’గా, అలాగే క్రికెటర్‌గా రెండు భిన్నమైన షేడ్స్‌లో కనిపించబోతున్నాడు. నటన, బాడీ లాంగ్వేజ్ పరంగా ఇది ఆయన కెరీర్‌లో మరో కొత్త ఛాలెంజ్‌గా భావిస్తున్నారు అభిమానులు.

## ఈ వారం అదిరిపోయే ఎంటర్టైన్మెంట్..




వేసవి కాలం మొదలైంది. దీంతో ఇప్పుడు ప్రేక్షకులను అలరించేందుకు కొత్త కొత్త సినిమాలు థియేటర్లలో సందడి చేసేందుకు రెడీ అయ్యాయి. కొత్త సినిమాల కోసం అటు అడియన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తుండగా.. మరోవైపు ఓటీటీలో సస్పెన్స్ థ్రిల్లర్ మూవీస్, వెబ్ సిరీస్ మెప్పించేందుకు సిద్ధమయ్యాయి. ఇంట్లోనే కూర్చుని కుటుంబంతో కలిసి ఓటీటీలో ఎంటర్టైన్మెంట్ ఎంజాయ్ చేయడానికి పలు చిత్రాలు రెడీ అయ్యాయి. ఈసారి పలు సినిమాలకు, వెబ్ సిరీస్ లకు మరింత రెస్పాన్స్ వస్తుంది. అందుకే ఈ వారం ఓటీటీలో, థియేటర్లలో వచ్చే సినిమాల గురించి తెలుసుకుందామా. విభిన్నమైన ప్రేమకథలు, మాస్ యాక్షన్ డ్రామాలు, హారర్ మూవీస్, సస్పెన్స్ థ్రిల్లర్ కథలు ఇప్పుడు డిజిటల్ ప్లాట్ ఫామ్ పైకి రానున్నాయి. మరీ ఈ వారం రిలీజ్ అయ్యే సినిమాల గురించి తెలుసుకుందామా.

**డెకాయిట్..**

విభిన్న కంటెంట్ చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నాడు అడివి శేష్. ఇప్పుడు డెకాయిట్ అంటూ అడియన్స్ ముందుకు రాబోతున్నాడు. అడివి శేష్, మృణాల్ ఠాకూర్ జంటగా నటిస్తున్న ఈమూవీ ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదల కానుంది.

**ఎల్ఐకే..**

ఎల్ఐకే.. లవ్ ఇన్సురెన్స్ కంపెనీ.. డైరెక్టర్ విఘ్నేష్ శివన్ తెరకెక్కిస్తున్న సినిమా ఇది. ప్రదీప్ రంగనాథన్, కృతి శెట్టి జంటగా నటించిన ఈ మూవీని ఏప్రిల్ 1న0 రిలీజ్ చేయనున్నారు. ఈ చిత్రాన్ని తమిళంతోపాటు తెలుగులోనూ విడుదల చేయనున్నారు. ఇందులో ఎస్జే సూర్య, యోగిబాబు, గౌరీ కిషన్, శారా కీలకపాత్రలు పోషిస్తున్నారు.

**పళ్లిచట్టంబి..**

మలయాళీ నటుడు టొవినో థామస్, కయాదు లోహర్ జంటగా నటిస్తున్న సినిమా పళ్లి చట్టంబి. పీరియాడికల్ యాక్షన్ డ్రామాగా వస్తున్న ఈ చిత్రాన్ని డైరెక్టర్ డీజో జోస్ ఆంటోనీ తెరకెక్కిస్తున్నారు. మలయాళంతోపాటు తెలుగులోనూ ఈ సినిమాను ఏప్రిల్ 10న విడుదల చేయనున్నారు.

**ఓటీటీటీలో విడుదలయ్యే సినిమాలు..**

**జియో హాట్ స్టార్..**

ది టెస్టమెంట్స్ (వెబ్ సిరీస్) ఏప్రిల్ 08 ది క్లీనింగ్ లేడీ (వెబ్ సిరీస్) ఏప్రిల్ 08 థాయ్ కిళవి తమిళం ఏప్రిల్ 10

**అమెజాన్ ప్రైమ్..**

నిప్పన్ సంగోకు.. వెబ్ సిరీస్.. ఏప్రిల్ 05 ది బాయ్స్.. వెబ్ సిరీస్.. ఏప్రిల్ 08 ఓ రోమియో.. హిందీ.. ఏప్రిల్ 10

**నెట్ ఫ్లిక్స్..**

బీప్.. వెబ్ సిరీస్.. ఏప్రిల్ 08 అన్ టోల్డ్.. చెస్ మేట్స్.. వెబ్ సిరీస్.. ఏప్రిల్ 08 తూ యాన్ మైన్.. హిందీ.. ఏప్రిల్ 10

## నా రేటు ఇంత అని ఫిక్స్ చేశారు..

ఢీ డ్యాన్సర్, బిగ్ బాస్ మాజీ కంటెస్టెంట్ నైనికా అనసూరు తన క్యాస్టింగ్ కౌచ్ అనుభవాన్ని బయట పెట్టింది. ప్రస్తుతం టీవీ షోలతో బిజీ బిజీగా ఉంటోన్న ఆమె తాజాగా ఓ టాక్ షోకు హాజరైంది. తన పర్సనల్ అండ్ ప్రొఫెషనల్ లైఫ్ నకు సంబంధించి పలు ఆసక్తికర విషయాలు పంచుకుంది. అలాగే క్యాస్టింగ్ కౌచ్ కు సంబంధించిన తనకు ఎదురైన చేదు అనుభవాలను బయట పెట్టింది. ‘చాలా మంది అమ్మాయిల్లాగే నేను కూడా ఇండస్ట్రీలో కాస్టింగ్ కౌచ్ బారినపడ్డాను. ఒకసారి నాకు బాగా పరిచయమైన వ్యక్తి ఫోన్ చేసి, నా ఫొటోలు అసభ్యకరంగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయని, వాటికి రేట్లు కూడా ఫిక్స్ చేస్తున్నారని చెప్పాడు. అది విన్న వెంటనే నేను షాక్ అయ్యాను. నా ప్రమేయం లేకుండా ఇలాంటి ఘటనలు ఎలా జరుగుతాయో అర్థం కాక షాక్ లో ఉండిపోయాను. నా ఫ్రెండ్ మాటలు విన్నాక నాకు తీవ్రంగా కోపం, అసహ్యం కలిగింది. ఇప్పుడున్న పరిస్థితుల్లో సినిమా ఇండస్ట్రీ చాలా వల్గర్‌గా మారిపోయింది. నేరుగా కమిట్మెంట్‌స్‌ని అడుగుతున్నారు. ఒకసారి బ్రాండ్ ప్రమోషన్ పేరుతో ఒక వ్యక్తి నన్ను సంప్రదించాడు. మొదట అతను చెప్పిన ‘పర్సనల్ రిక్వైర్మెంట్’ అంటే ఏమిటో అర్థం కాలేదు. కానీ పదేపదే అదే విషయాన్ని చెప్పడంతో అసలు విషయం అర్థమైంది. నాకు తెలిసి కొంత మంది అమ్మాయిల వల్లే ఇండస్ట్రీలో ఈ పరిస్థితి దాపరించింది. కమిట్మెంట్ కి రెడీ అయితే ఆఫర్స్ వస్తాయనే కొంతమంది అలాగే చేస్తున్నారు. ఒక వేళ నేను నటిని అయితే.. నా కూతురిని మాత్రం ఇండస్ట్రీకి రానివ్వను.



Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**